17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 1 డిసెంబర్ 2023
పేజీలు : 9

## ఓటు హక్కు వినియోగించుకున్న రేవంత్‌రెడ్డి



ఓటు హక్కు వినియోగిం చుకున్న మాజీ ఎమ్మెల్యే, రేవంత్‌రెడ్డి సోదరులు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తన ఓటు హక్కును వినియోగించుకోగా రేవంత్‌రెడ్డి సోదరులు కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జి ఏ.తిరుపతిరెడ్డి, ఏ.కృష్ణారెడ్డి కొడంగల్ జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో పోలింగ్ బూత్ నెం.237లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

-జిల్లా వ్యాప్తంగా 69.77శాతం పోలింగ్ నమోదు -జిల్లా కేంద్రంలోని సంఘం లక్ష్మీ బాయి పాఠశాలలో ఎన్నికల సరళిని పరిశీలించిన కలెక్టర్ నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్30): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో గురువారం ప్రశాంతంగా ముగిసింది.చెదురు మదురు ఘటనలు మినహా జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.జిల్లాలోని తాండూరు, కొడంగల్, పరిగి, వికారాబాద్ నియోజకవర్గాల్లో మొదటగా ఉదయం 5:30 గంటలకు అన్ని రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించారు. వికారాబాద్, తాండూర్, పరిగి,కొడంగల్ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాలకు తమ ఓటు హక్కును వినియో గించుకునేందుకు ఓటర్లు ఉదయం 7:00 గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు వచ్చారు.ఉదయం 7:00 గంటల నుంచి ఉదయం 09:00 గంటల వరకు కాస్త మందకొడిగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మిగతా 3లో

## రాత్రైనా పూర్తికాని ఓటింగ్

- సాయంత్రానికి పెరిగిన ఓటర్ల తాకిడి
- రాత్రి 7దాటినా పూర్తికాని పోలింగ్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 28): షాద్‌నగర్ నియోజకవర్గంలో ఉదయం నుంచి మందకోడిగా సాగిన పోలింగ్ సాయంత్రానికి ఊపందుకుంది. సుదూర ప్రాంతాల నుంచి పల్లెలకు వచ్చిన ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు. చెదురు మొదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. నియోజకవర్గ వ్యాప్తంగా 255పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారని, మొత్తం 2,36,338ఓట్లు ఉన్నాయన్నారు. 21రూట్లల్లో 584మంది పోలీసులు బందోబస్తు నిర్వహించగా 1150మంది ఉద్యోగులు ఎన్నికల ప్రక్రియలో విధులు నిర్వహించారు. నియోజకవర్గవ్యాప్తంగా సాయంత్రానికి ఓటర్ల తాకిడి పెరగడంతో రాత్రి 7దాటినా పోలింగ్ పూర్తికాలేదు. అక్కడక్కడ చెదురుమొదురు ఘటనలు మినహా ఓటింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5గంటల వరకు 73.54శాతం ఓటింగ్ పూర్తైంది. రాత్రి 9 కావస్తున్నా ఓటింగ్ కొనసాగుతుంది. ఉదయం నుంచి మందకోడిగా సాగిన ఓటింగ్ సాయంత్రం ఊపందుకుంది.

## ఓటు మా హక్కు అంటున్న తొలిసారి వేస్తున్న ఓటర్లు...

### మా ఓటే ఆయుధం అంటున్న యువతులు....



పరిగి,మేజర్ న్యూస్ (నవంబర్30):18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలనే వయోజనులకు ఓటు హక్కు అనే నినాదంతో పరిగి నియోజకవర్గంలో కొత్త ఓటర్లు తొలిసారిగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు తమ హక్కుగా భావించి తమ ఓటుతో మార్పు చూడవచ్చని భావనతో తమ ఓటుతో అభివృద్ధి సంక్షేమం అనే నినాదంతో యువతీ యువకులు వారికి నచ్చిన వారికి ఓటు వేసి తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



★ఓటు వేయడం సంతృప్తి నిచ్చింది :పొటేదార్ కావ్య, పరిగి( తొలిసారి ఓటరు )...మొట్ట మొదటి సారిగా ఓటు హక్కు వినియోంచుకున్నాను. చాలా సంతోషంగా ఉంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలతోపాటు, విద్యాభివృద్ధికి కృషి చేసే నాయకుడికే ఓటు వేయడం మరింత సంతోషాన్ని ఇచ్చింది. తాను వేసి ఓటు అభ్యర్థి తప్పని సరిగా గెలవాలని కోరుకుంటున్నా. ★మొదటి సారి ఓటు వేయడం ఆనందంగా ఉంది:బొంపల్లి. వర్షిణి. ఖుదావంద్ పూర్...ఈ ఎన్నికల్లో నాకు తొలిసారిగా ఓటు హక్కు రావడం, మొదటి సారి గా ఓటు హక్కు వినియోగించుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఓటు అనేది ప్రతి ఒక్కరూ వేయాలి.

## ప్రశాంతంగా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

- ఈవిఎం మొరాయింపుతో అప్పారెడ్డిపల్లి 222 పోలింగ్‌బూత్‌లో గంటన్నర సేపు ఓటింగ్ అంతరాయం
- మాడ్గుల 233పోలింగ్ బూత్ ఈవిఎం టెక్నికల్ ప్రాబ్లమ్‌తో 7-10 గంటలకు ఓటింగ్ ప్రారంభం
- కలకొండ 240 పోలింగ్ బూత్ ఈవిఎం పనితీరు ఆలస్యంతో గంటల తరబడి క్యూలో నిలబడ్డ ఓటర్లు
- మాడ్గులతో పాటు వివిధ గ్రామాల్లో ఓటింగ్ సరళిని పరిశీలించిన కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ అభ్యర్థులు
- సాయంత్రం 5గంటల వరకు మండల వ్యాప్తంగా 62.52% ఓట్లు పోలైనట్లు ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి నిరంజన్‌రావు వెల్లడి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 30): మాడ్గుల మండలంలో గురువారం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. మిగతా 2లో

# ప్రశాంతంగా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్





**మొదటిపేజీ తరువాయి...** కల్వకుర్తి అసెంబ్లీ బరిలో వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు 24మంది పోటీలో ఉండగా మండలంలోని 50 పోలింగ్ బూత్‌లలో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి బారులు తీరి కనిపించారు. ఈ సందర్భంగా ఉదయం 7గంటలకు ప్రారంభం కావాల్సిన ఓటింగ్ ప్రక్రియ మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి 222 పోలింగ్ బూత్‌లో పలుమార్లు ఈవిఎం మొరాయించడంతో సుమారు గంటన్నర సేపు ఓటింగ్‌కు ఆటంకం ఏర్పడింది. అదేవిధంగా మాడ్గుల 233 పోలింగ్ బూత్‌లో ఈవిఎం సాంకేతిక సమస్య మూలంగా 7గంటల 10 నిమిషాలకు ఓటింగ్ ప్రారంభమైంది. కలకొండ 240 పోలింగ్ బూత్‌లో ఈవిఎం అలస్యంగా పనిచేయడంతో గంటల తరబడి ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు క్యూలో నిలబడ్డారు. ఈ సందర్భంగా మాడ్గుల మండలం అవురుపల్లి, నల్లవారిపల్లి, మాడ్గుల, బ్రాహ్మణపల్లి , ఇర్విన్, కలకొండ తదితర గ్రామాలలో పోలింగ్ సరళిని కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించి ఎన్నికల అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నల్లవారిపల్లిలో పోలింగ్ బూత్‌కు వెళ్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డిని అక్కడున్న బిఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకోవడంతో కొద్దిసేపు స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. ఎన్నికల అధికారులు , పోలీసులు కల్పించుకోవడంతో పరిస్థితి అధుపులోకి వచ్చింది. అదే విధంగా మండల పరిధిలోని నాగిల్ల, మాడ్గులలో పోలింగ్ సరళిని బిఆర్ఎస్ అభ్యర్థి గుర్కా జైపాల్‌యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాడ్గులలో పోలింగ్ బూత్‌కు వెళ్తున్న ఆయనను అక్కడున్న కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోవడంతో పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు. కాగా ఓటర్లు పోలింగ్ కేంద్రంలోకి చేరుకోవడానికి నిర్ణీత గడువు సాయంత్రం 5గంటల వరకు 62.52 శాతం ఓట్లు పోల్ కాగా, రాత్రివరకు కూడ మండలంలోని అవురుపల్లి, నాగిల్ల, సుద్ధపల్లి తదితర గ్రామాలలో ఓటర్లు భారీగా బారులు తీరి కనిపించారు. ఇదిలా వుండగా విద్య, ఉద్యోగ, ఉపాధి, వ్యాపార నిమిత్తం హైద్రాబాద్‌లాంటి దూరప్రాంతాల్లో నివాసాలు ఉంటున్న మండల ప్రజలు ఓటుహక్కును వినియోగించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో గ్రామాలు, తాండాల్లో సందడి వాతావరణం నెలకొంది. మొత్తంగా ఒకటి రెండు చెదురుమదురు ఘటనలు మినహా మండలంలో అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప్తంగా 50 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఓటింగ్ ప్రక్రియ రాత్రివరకు కొనసాగడంతో మండలంలో తుది పోలింగ్‌శాతం తెలియాల్సివుంది.

## ఓటు హక్కు వినియోగించుకున్న అందెల

**★నేను ఓటు వేశా.. మీరు ఓటు వేయండి, వేయించండి... అందెల**



బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 30); గురువారం నాడు జరిగిన తెలంగాణ సాధారణ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ ఓటును వినియోగించుకున్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామం అంబేద్కర్ నగర్లో నున్న 286 బూతు జిల్లా ఉన్నత పాఠశాలలో భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి అమూల్యమైన ఓటును కుటుంబ సభ్యులతో వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు సమయం వృధా కాకుండా ఓటు వేసి, వేయించి , వృద్ధులకు వికలాంగులకు సాయం చేయాలని ఓటు వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి వ్యక్తి వినియోగించుకోవాలని కోరారు. మీ అమూల్యమైన ఓటును సేవా చేసే నాయకుని ఎన్నుకోగలరని కోరారు. ప్రముఖ పార్టీల నాయకులు వివిధ నియోజకవర్గాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి అభ్యర్థి అందెల సతీమణి అండాలు, కూతురు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు









**ఆమనగల్లు, మేజర్ న్యూస్ నవంబర్ 30 కల్వకుర్తి నియోజకవర్గం తో పాటు** ఆమనగల్లు మండలంలో గురువారం నిర్వహించిన శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆమనగల్లు పట్టణంలో బిజెపి అభ్యర్థి ఆచారి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం చేసిన ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది బ్రతుకుతెరువు కోసం హైదరాబాద్లో జీవనం సాగిస్తున్న ఈ ప్రాంత ఓటర్లు గురువారం ఉదయాన్నే తమ తమ గ్రామాలకు క్యూ కట్టి ఓటు హక్కును వినియోగించుకున్నారు ఆమనగల్లు మండలంలో ఎన్నికల బందోబస్తు ను క్రైమ్ అదనపు డీసీపీ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పర్యవేక్షించారు. తొలిసారి ఓటు హక్కు పొందిన యువతి యువకులు ఆనందోత్సవాల మధ్య స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు వృాఎద్ధులు దివ్యాంగులు సహాయకుల చేత పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటు వేశారు. పోలింగ్ ముగిసే సమయానికి కల్వకుర్తి నియోజకవర్గం 64. 05% ఓట్లు పోలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.






గండిపేట్, మేజర్‌న్యూస్ (నవంబర్ 30) :

నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న ముంగి జైపాల్‌రెడ్డి దంపతులు, రాజేంద్రనగర్ నియోజకవర్గం పీసీసీ సభ్యులు కొడంగల్ నియోజకవర్గం సమన్వయకర్త ముంగి జైపాల్‌రెడ్డి, రాజేంద్రనగర్ మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు ముంగి జ్యోతిలు..



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పీ అండ్ పి కాలనీలో ఓటు హ క్కు న ు వినియోగించుకున్న బీఆర్ఎస్ పార్టీ 6 వ వార్డు ఇంచార్జ్ బుర్ర సు మ న్ గౌ డ్ దంపతులు



నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న కౌన్సిలర్ జీ. శివారెడ్డి



తమ ఓటు హక్కును వినియోగించుకున్న నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ కే. ఉషారాణి

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్







**మొదటిపేజీ తరువాయి...**

ఉదయం110:00 గంటల తరువాత ఓటింగ్ శాతం పెరిగింది.మధ్యాహ్నం 1:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.జిల్లాలో సాయత్రం 5:00 గంటల వరకు 69.79% పోలింగ్ నమోదు అయ్యింది.వికారాబాద్ నియోజకవర్గంలో 68.1%ఓటింగ్ నమోదు కాగా,కొడంగల్ నియోజకవర్గంలో 70.05% ఓటింగ్ నమోదు కాగా,తాండూర్ నియోజకవర్గంలో 71.02% ఓటింగ్ నమోదు కాగా,పరిగి నియోజకవర్గంలో 69.34% ఓటింగ్ నమోదైంది.వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లిలోని సంఘం లక్ష్మీబాయి పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,ఎస్పీ కోటిరెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అదే విధంగా పోలింగ్ సరళీని కలెక్టర్ నారాయణ రెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించారు.వికారాబాద్ నియోజకవర్గంలోని వికారాబాద్ పట్టణంలోని బిటిఎస్ కాలనీలోన పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్,బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.వికారాబాద్ మండలం నారాయణపూర్‌లో బీఆర్ఎస్,కాంగ్రెస్ నేతల మధ్య ఘర్షణ నెలకొంది.బొంరాస్‌పేట మండలం రేగడి మైలారం గ్రామంలో కాంగ్రెస్,బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.పోలీసులు రంగప్రవేశం చేసుకుని ఇరువర్గాల నాయకులను చెదరగొట్టారు.ఇలాంటి చిన్న,చిన్న ఘటనలు మినహా జిల్లాలోని అన్ని పోలింగ్‌కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరగింది.పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.దోమ మండలం శివారెడ్డిపల్లిలో పరిగి కాంగ్రెస్ అభ్యర్థి టి.రాంమ్మోహన్‌రెడ్డి ఓటు హక్కు వినియోగించుకోగా,పరిగిలో బీఆర్ఎస్ అభ్యర్థి కె.మహేష్‌రెడ్డి,పరిగిలో బీజేపీ అభ్యర్థి మారుతి కిరణ్ బునేటి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.వికారాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్ తన సతీమణీ డా.సబితా ఆనంద్‌తో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.మర్పల్లిలోని పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.అదే విధంగా వికారాబాద్ పట్టణంలో బీజేపీ అభ్యర్థి నవీన్‌కుమార్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అదే విధంగా మొమిన్‌పేట మండలం చీమలదరి గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో బీఎస్పీ అభ్యర్థి జి.క్రాంతి కుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.తాండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్‌రెడ్డి బషీరాబాద్‌లోని తమ స్వగ్రామం ఇందర్‌చేడ్‌లోని పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.అదే విధంగా రాష్ట్ర మంత్రి,జడ్పీ చైర్‌పర్సన్ పట్నం మహేందర్‌రెడ్డి,పట్నం సునీతా రెడ్డిలు వారి కుమార్తె,కుమారుడితో కలిసి తాండూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.కొడంగల్‌లో టిపిసిసి అధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎ.రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.కోస్గిలో బీజేపీ అభ్యర్థి బంటు రమేష్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అదే విధంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం జిల్లాలోని నవాబుపేట మండలం చించల్‌పేటలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఉరిపి పీల్చుకున్నారు.జిల్లాలోని 4 నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లోని ఈవిఎంలను వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ గోదాంకు తీసుకువచ్చి భద్రపర్చానున్నారు.డిసెంబర్ 03వ తేదిన అక్కడే నాలుగు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు.

## బొంరాస్‌పేట్ మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్







బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్, (నవంబరు 30): అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం జరిగిన పోలింగ్ సరళి ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ కేంద్రాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి, రేగడిమైలారం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల దగ్గర కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణతో స్వల్ప ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. తుంకిమెట్ల గ్రామంలోని 194వ పోలింగ్ బూత్‌లో గంట పాటు ఈవీఎం మొరాయించడంతో రాత్రి 7 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. గౌరారం గ్రామంలో ఉదయం 10 గంటల సమయంలో 215 పోలింగ్ బూత్‌లో అరగంట పాటు ఈవీఎం మొరాయించడంతో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 82 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.



మంత్రి మల్లా రెడ్డి ఆయన సతీమణితో ఓటు హక్కు వినియగించుకున్నారు

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్..

### ★ రాత్రి 9 వరకు కొనసాగిన పోలింగ్

### ★ కుల్కచర్ల మండలంలో 77 శాతం పోలింగ్





కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 30)శాసనసభ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చితమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉమ్మడి కుల్కచర్ల మండలం వ్యాప్తంగా వీరాపూర్, బోంరెడ్డిపల్లి గ్రామంలో రాత్ర 9 వరకు ఓటర్లు ఓటు నమోదు చేసుకున్నారు. తొలిసారి ఓటు హక్కు వచ్చిన యువతీయువకులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపించారు. డిసెంబర్ 3నా పలితాలు వెలువడనున్నాయి. ఉమ్మడి కుంకుచర్ల మండలాలలో 59 వేల 495 ఓటర్లు ఉండగా 46వేల 87 మంది ఓట్లు వేశారు. మొత్తంగా 77 శాతం పొలైంది. ఉమ్మడి కుల్కచర్ల మండల వ్యాప్తంగా పురుషులు 30,289 ఓటర్లు ఉండగా 23,258 మంది ఓటు వేశారు . మహిళలు 19,202 ఉండగా 22,825 మంది ఓట్లు వేశారు . 4 గురు ట్రాన్స్ జెండార్స్ ఓటు వేసినట్లు అధికారులు వెల్లడించారు.



కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు

## జల్ పల్లిలో ప్రశాంతంగా పోలింగ్ - 28వార్డులలో 55శాతం జరిగిన పోలింగ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్30):జల్ పల్లి మున్సిపాలిటీలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా పహాడీ షరీఫ్ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఉదయం ఏడు గంటల నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు జరిగింది.

కొన్నిచోట్ల మాత్రం సమయం ముగిసిన క్యూ లైన్ లలో ఓటర్లు వేచి ఉన్నారు. పోలింగ్ ఉదయం ప్రారంభమైనప్పుడు ఓటర్లు పెద్దగా పోలింగ్ కేంద్రాలలో కనిపించలేదు.కానీ మధ్యాహ్నం నుంచి ఓట్లు వేయడానికి ఎక్కువమంది రావడంతో క్యూ లైన్ లు నిండిపోయాయి. ఉదయం 10:గంటల వరకు 15 శాతం జరిగిన పోలింగ్, 12 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 55శాతం పోలింగ్ జరిగింది. ఉదయం 9 గంటల వరకు పెద్దగా కనిపించని ఓటర్లు,12 తర్వాత అందరూ ఒక్కసారిగా రావడంతో గంటల కొద్ది లైన్ లో వేచి ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది.

బిజెపి,బిఆర్ఎస్ మధ్య చెదురుమధురు సంఘటన జరిగిన పోలీసుల రంగప్రవేశంతో సద్దుమణిగింది.జల్ పల్లి మున్సిపాలిటీలో మొత్తం 28 వార్డులలో 73 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, 55శాతం పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు.పహాడీ షరీఫ్, కొత్తపేట్, షాహినగర్, వాదే ముస్తఫా లో 45శాతం పోలింగ్ జరగగా, శ్రీరామ కాలనీ,జల్ పల్లి గ్రామంలో 55శాతం పోలింగ్ జరిగింది.

# కొత్తూరు మండలంలో 78 శాతం పోలింగ్

### ఎన్నికల్లో విజయం ఏ పార్టీని వరించనుందోనంటూ మండలంలో మొదలైన ఉత్కంఠ

### మండలంలో పెరిగిన ఓటింగ్ శాతం - కాంగ్రెస్‌కు అనుకూలమంటున్న సర్వేలు





కొత్తూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 30): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం కొత్తూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని 27 పోలింగ్ బూతులలో పోలింగ్ ప్రక్రియ సాఫీగా సాగింది. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాలను ఉదయం ఐదున్నర గంటల నుండి ఎన్నికల అబ్జర్వర్ చంద్రకాంత్‌డాంగే, శంషాబాద్ డిసిపి కె. నారాయణరెడ్డిలు సందర్శించి పర్యవేక్షించడంతో ఓటర్లు. పోలింగ్ కేంద్రాలకు చేరుకుని స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా ఇటీవల ఓటుహక్కును పొంది తొలిసారి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్న యువత ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినీయోగం చేసుకోవాలని కోరారు. బుధవారం సాయంత్రమే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది, గురువారం ఉదయాన్నే పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పూర్తి చేసి, మాక్ పోలింగ్ నిర్వహించి, ఓటింగ్‌ను మొదలుపెట్టారు. గురువారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగాల్సి వుండగా కొన్ని పోలింగ్ బూతుల్లో సాయంత్రం 6-30 గంటలవుతున్నా కూడా పోలింగ్ కేంద్రాల ఆవరణలో ఓటర్లు బారులు తీరి కనిపించారు. 5గంటల లోపు పోలింగ్ బూత్ ఆవరణలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అధికారులు టోకెన్లు ఇచ్చి అనుమతించారు. సాయంత్రం 6-30 గంటల వరకు కొత్తూరు మున్సిపాలిటీతో పాటు మండలంలోని అన్ని పోలింగ్ బూతుల్లో 78 శాతం ఓటింగ్ నమోదయింది. ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతున్నందున మండల వ్యాప్తంగా తుది ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది.గురువారం మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిలు వేరు వేరుగా సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.

# చెదురుముదురు సంఘటనలతో ముగిసిన పోలింగ్





మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 30) : రాష్ట్ర వ్యాప్తంగా నిన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలు సజావుగా సాగిన, మండలంలో మాత్రం అక్కడక్కడా చెదురుముదురు సంఘటనలు చోటు చేసుకున్నాయి. మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతో పాటు, తాళ్లపల్లి గూడ, బండలేమూర్, చెన్నారెడ్డి గూడ గ్రామాలలో పోలీసులు లాఠీ ఝులిపించారు. మండల కేంద్రంలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద గుమిగూడిన వివిధ పార్టీల నాయకులను పోలింగ్ కేంద్రానికి దూరంగా వెళ్లాలని పోలీసులు ఆదేశించిన వినకపోవడంతో పోలీసులు లాఠీలకు పని చెప్పారు. దీంతో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 10 గంటల వరకు మందకొడిగా సాగిన ఆ తర్వాత ఊపందుకుంది. నోములలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలింగ్ కేంద్రం లోపలికి వెళ్లి ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు వారితో వాగ్వాదానికి దిగడంతో పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 30): కందుకూరు మండలం అగర్‌మియాగూడ గ్రామంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి, సర్పంచ్ ఈర్లపల్లి భూపాల్‌రెడ్డి, అంజిరెడ్డి, జంగారెడ్డి, యాదిరెడ్డి,జంగారెడ్డి, మహిపాల్‌రెడ్డి, యాదిరెడ్డిలు ఓటు వినియోగించుకున్నారు.

## ఉత్సాహంతో ఓటుహక్కు వినియోగించుకున్న కొత్త ఓటర్లు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 30):మాడ్గుల మండలంలోని 33 గ్రామపంచాయతిల పరిధిలోని గ్రామాలు, తాండాలలో కొత్తగా ఓటుహక్కు పొందిన యువతీ, యువకులు గురువారం అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా హైద్రాబాద్, ఇబ్రహీంపట్నం తదితర పట్టణాల్లో విద్యాభ్యాసం చేస్తున్న 18యేండ్లు నిండి ఓటుహక్కు పొందిన పలువురు విద్యార్థినీ, విద్యార్థులు స్వగ్రామాలకు చేరుకొని ఓటుహక్కును సద్వినీయోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిజాయితి కలిగిన పాలకులను ఎంచుకునేందుకు ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని, ఈ ప్రాంత అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తారన్న నమ్మకం కల్పించినవారికే తాము తొలిసారిగా ఓటువేసినట్లు చెప్పారు.

## నేను ఓటు వేశా మీరు వేయండి - వేయించండి

**బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్**



మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబరు 30):నేను ఓటు వేశా మీరు వేయండి వేయించలని మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. గురు వారం నాదర్ గుల్ అంబేద్కర్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో 286 బూత్ లో ఓటు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరూ సమయం వృథా కాకుండా ఓటు వేసి వృద్ధులు, వికలాంగులకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ప్రశ్నించే గుణం, స్వాతంత్ర్య ఫలాలు అనుభవించే హక్కు ఉంటుందని అందెల శ్రీరాములు అన్నారు.బాధ్యతగా ఓటు వేసి పోలింగ్ శాతం పెంచి భవిష్యత్ తరాలకు స్పూర్తిగా ఉండాలని శ్రీరాములు యాదవ్ ఆకాంక్షించారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక్క ఇంట్లో ఓట్లు జంబ్లింగ్ అయ్యాయని చెప్పడానికి నిదర్శనం.. తన సతీమణి అండాలు ఓటు ఒకదగ్గర... నాదీ ఒకదగ్గర వచ్చిందన్నారు.ఓటర్లు అప్రమత్తంగా ఉండి పోలింగ్ బూత్ ను తెలుసుకుని తప్పకుండా గుర్తింపు కార్డును వెంట తీసుకెళ్లాలని సూచించారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులు









కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (నవంబరు 30): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం జరిగిన పోలింగ్‌లో కొడంగల్ ఎమ్మెల్యే బరిలో పోటీ పడుతున్న అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఏనుముల రేవంత్‌రెడ్డి సతీమణి గీత, కూతురు నైనిషాతో కలిసి స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో పోలింగ్ బూత్ నెం.237లో ఓటు హక్కును వినియోగించుకోగా బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి కోస్గి మండల పరిధిలోని మీర్జాపూర్ గ్రామంలో సతీమణి శృతి, కుమారుడు హితేశ్‌రెడ్డి, కుమార్తెతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా బీజేపీ అభ్యర్థి బంటు రమేశ్ కోస్గి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్ నెం.137లో, బీఎస్పీ అభ్యర్థి నర్మదా కిష్టప్ప కొడంగల్ మండల పరిధిలోని అంగడిరైచూర్ గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంతకు ముందు కొడంగల్‌లో తన నివాసంలో రేవంత్‌రెడ్డి దంపతులు గోపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఓటేసిన అభ్యర్థులు....

**కొడంగల్,పరిగి,వికారాబాద్,తాండూరు నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ స్వగ్రామల్లో ఓటేశారు**









వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్30)ః వికారాబాద్ జిల్లా తాండూరు, పరిగి,కొడంగల్, వికారాబాద్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్,బీజేపీ పార్టీల నుంచి పోటీ చేసిన అభ్యర్థులు తమ స్వగ్రామాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.తాండూరు బీఆర్ఎస్ అభ్యర్థి పైలెట్ రోహిత్ రెడ్డి బషీరాబాద్ మండలం ఇందర్‌చేడ్‌లో,తాండూరు కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి,తాండూరు జనసేన అభ్యర్థి ఎన్.శంకర్ గౌడ్‌లు వారి స్వగ్రామాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.వికారాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి డా.మెతుకు ఆనంద్ వికారాబాద్‌లో,కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ మర్పల్లిలో,బీజేపీ అభ్యర్థి పి.నవీన్ కుమార్ వికారాబాద్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పరిగి బీఆర్ఎస్ అభ్యర్థి కె.మహేష్ రెడ్డి పరిగిలో,కాంగ్రెస్ అభ్యర్థి టి.రాంమ్మోహన్ రెడ్డి దోమ మండలం శివారెడ్డిపల్లిలో,బీజేపీ అభ్యర్థి మారుతి కిరణ్ బునేటి పరిగిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.కొడంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి కోస్గీ మండలం మీర్జాపూర్‌లో,కాంగ్రెస్ అభ్యర్థి ఎనుముల రేవంత్ రెడ్డి కొడంగల్‌లో,బీజేపీ అభ్యర్థి బంటు రమేష్ కోస్గీలో తమ ఓటును వినియోగించుకున్నారు.

## ఈవీఎం మొరాయింపుతో..ఓటర్లకు ఇబ్బందులు



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్, (నవంబరు 30): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గురువారం జరిగిన పోలింగ్ ప్రక్రియలో బొంరాస్‌పేట్ మండల పరిధిలోని తుంకిమెట్లలో 194వ పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించింది. మధ్యాహ్న సమయంలో 2 గంటల పాటు ఈవీఎం మొరాయించడంతో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గురువారం రాత్రి 8:30 గంటలైనా పోలింగ్ కొనసాగింది. పోలింగ్ పూర్తయ్యేందుకు దాదాపు మరో 2 గంటల సమయం పట్టొచ్చునని అధికారులు తెలిపారు.

## ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలి

**-అయ్యప్పస్వామి దేవాలయ కమిటి చైర్మన్ వెంకట్రాంరెడ్డి గురుస్వాములు ఈశ్వరయ్య, సతీష్ -అయ్యప్పస్వామి విగ్రహానికి వెండి తొడుగుకు విరాళం**



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 30)ఃప్రతి ఒక్కరిలో దైవచింతన చింతన కలిగి ఉండాలని అయ్యప్పస్వామి దేవాలయ కమిటి చైర్మన్ వెంకట్రాంరెడ్డి గురుస్వాములు ఈశ్వరయ్య, సతీష్ అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని అయ్యప్పకొండపై పూజలందుకుంటున్న అయ్యప్పస్వామికి వెండి తొడుగు చేయించేందుకు కుల్కచర్ల గ్రామానికి చెందిన బండని అంజనేయులు గౌడ్ రూ.2,10,000 విరాళం అందించారు. ముందుగా వెండి తొడుగు చేయడానికి మహబూబ్ నగర్ తయారిదారుకు 50 వేలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అయ్యప్పస్వామికి వెండి తొడుగు చేయించేందుకు ముందుకు వచ్చిన గురుస్వామి అంజిని అభినందించారు. అయ్యప్పస్వామి దేవాలయం అభివృద్ధికి దాతలు ముందుకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు గణేశ్ గురుస్వామి, బాలయ్య, సంగప్ప, వెంకటయ్య, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

## ముగిసిన పోలింగ్ నాయకుల గుండెల్లో గుబులు



**★ ఓటు హక్కు వినియోగించుకున్న నాయకులు**

**★ ఓటు వెయ్యడం నీ కర్తవ్యం**

పూడూరు మేజర్ న్యూస్ (నవంబర్ 30)ః ఓటు వేసి రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని పలువురు పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కాగా ఓటు వేయడానికి ప్రజలు పోలింగ్ బూతులకు భారీగా తరలివచ్చారు. మండల పరిధిలోని మన్నెగూడ పోలింగ్ బూత్ లో 100 ఏళ్ల వృద్ధురాలు, మీర్జాపూర్ గ్రామ యువకులు సుభాష్ ఓటు హక్కును వినియోగించుకొని ఆదర్శంగా నిలిచారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వివిధ పార్టీల నాయకులు యువకులు ప్రజలు తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఒక్క ఓటు హక్కు నిర్లక్ష్యమైన ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరమని పలువురు మేధావులు పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయ అవకాశాలపై అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎవరికి వారే భీమా వ్యక్తం చేస్తున్నారు వేచి చూడాలి ప్రజలు ఎవరికి పట్టం కడతారో...



# స్వల్ప ఘటనలు మినహా రాజేంద్రనగర్‌లో ప్రశాంతంగా పోలింగ్

## సాయంత్రం 5 గంటల వరకు 50.1 శాతం నమోదు









రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 30):రాజేంద్రనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికలు చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.సాయంత్రం 5 గంటల వరకు సుమారు 53.14 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మల్లయ్య తెలిపారు. పోలింగ్‌కు ముందు పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది మాక్ పోలింగ్ నిర్వహించారు.అనంతరం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగింది.5 గంటల వరకు క్యూలో ఉన్న వారిని ఓటు వేసేందుకు అనుమతించారు.పలుచోట్ల పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లు బారులు తీరారు. సర్కిల్ కంటే గ్రామీణ ప్రాంతాల్లోనే పోలింగ్ శాతం ఎక్కువగా నమోదైంది.ఎన్నికల్లో తొలిసారి ఓటు హక్కు వచ్చిన యువతీయువకులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపించారు..ఉదయం నుంచి మందకొడిగా సాగిన పోలింగ్.. సాయంత్రం ఒక్కసారిగా ఊపందుకుంది.అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అయితే పోలింగ్ శాతం పై మాత్రం ఇంకా ఉత్కంఠ నెలకొంది.ఇదిలా ఉండగా పోలింగ్ కేంద్రంలో బటన్ నొక్కి పక్కకు వచ్చిన తర్వాత ఈవీఎం మిషన్లో కుయ్యుమని సౌండ్ రావడంతో పలువురు ఓటర్లు కంగుతున్నారు. మేము వేసిన ఓటు పడిందా లేదా అని ? కాసేపటికి వీవీ వీవీ ప్యాట్ లో ఓటు ఎవరికి వేశామని గుర్తు రావడంతో శాంతించారు.అంతే కాకుండా పోలింగ్ కేంద్రానికి పలువురు కేవలం ఓటర్ స్లిప్ లతో రావడంతో ఏదేని గుర్తింపు కార్డు అడగడంతో వెనుదిరిగి వెళ్లి ఐడీ కార్డు తీసుకువచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు.ఈ ఎన్నికల్లో మొత్తం 26 మంది అభ్యర్థులు బరిలోకి దిగి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో రాజకీయ నేతలు,అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.డిసెంబర్ 3 న ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి. ★ పోలింగ్ శాతం ఇలా..ఉదయం 7 నుంచి 5 గంటలకు పోలింగ్ సరళి వివరాలు...9 గంటల వరకు సుమారుగా 15 శాతం పోలింగ్ నమోదు కాగా,11 గంటల వరకు 17.23, మధ్యాహ్నం ఒంటిగంట వరకు సుమారు 23.5 శాతం పోలింగ్ నమోదయింది. మధ్యాహ్నం 3 గంటల వరకు 34.50 శాతం మేర పోలింగ్ నమోదవ్వగా..,సాయంత్రం ఐదు గంటల వరకు 44.3 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ★ అత్తాపూర్‌లో మొరాయించిన వీవీప్యాట్ మెషీన్...గంట ఆలస్యం..అత్తాపూర్‌లోని పోలింగ్ బూత్ 231లో వీవీప్యాట్ మెషీన్ సాంకేతిక లోపంతో మొరాయించింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ అధికారులు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించగా పనిచేయకపోవడంతో సంబంధిత సెక్టోరియల్ అధికారికి సమాచారం అందించారు.సాంకేతిక లోపం తలెత్తడంతోనే జరిగిందని ప్రాథమికంగా నిర్ధారించారు.గంట పైగా ఓటర్లు క్యూ లైన్ లో నిరీక్షించారు.దీంతో గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. ★ మైలార్ దేవులపల్లిలో ఓటు వేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్...రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఓటు హక్కు వినియోంచుకున్నారు.మైలార్ దేవులపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయన ఓటు వేశారు. ★ కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న తోకల శ్రీనివాస్ రెడ్డి..రాజేంద్రనగర్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి మైలార్ దేవులపల్లి ప్రభుత్వ పాఠశాలలో కుటుంబంతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.. ★ ఓటు హక్కు వినియోగించుకున్న జనార్దన్ రెడ్డితెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ జనార్దన్ రెడ్డి కుటుంబంతో కలిసి నలంద నగర్ కమ్యూనిటీ హాల్ లో ఓటు హక్కును గురువారం వినియోగించుకున్నారు. ఓటు వేసిన తర్వాత సిరా గుర్తును చూపించారు.

# బడంగ్ పేట్ , మీర్పేట్‌లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు





బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 30); బడంగ్ పేట్, మీర్పేట్ కార్పొరేషన్ లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసింది.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో చంద్రునిధులు సంఘటన మినహా, పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం చలిగాలుల సందర్భంగా చాలా మంది ఓటింగ్ కు దూరంగా ఉండడం, మధ్యాహ్నం తర్వాత పోలింగ్ ఊపందుకుంది. ముఖ్యంగా నాదర్గుల్, బడంగ్ పేట్, కుర్మల్ గూడ, బాలాపూర్, అల్మాస్గూడ, మీర్ పేట్ జిల్లెల గూడ, పోలింగ్ బూతులలో అనేకమంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుంచి మందకుడిగా సాగిన పోలింగ్ సాయంత్రానికి ఊపందుకుంది 10 గంటల వరకు మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో 12% 11 గంటల వరకు 24% ఒంటిగంట వరకు 41% మూడు గంటల వరకు 44% పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈసారి అనేకచోట్ల యువత తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 2290 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. అయితే వారి భవిష్యత్తు తేలాలంటే ఆదివారం వరకు ఎదురు చూడవలసిందే.కాలనీలు బస్తీలలో ఇళ్లకు తాళాలుప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవడానికి వెళ్లడంతో నగరంలోని కాలనీలు బస్తీలలో ఇళ్లకు తాళాలు కనిపించాయి నిన్న మొన్నటిదాకా సందడిగా ఉన్న ప్రదేశాలు బోసి పోయాయి. ఎల్బీనగర్ నియోజకవర్గంలో అటు గ్రామంలో ఓటు ఉన్నవారు సొంత ఊర్లో ఓటు వేసేందుకు మగ్గు చూపారు. ఇక్కడ ఉన్న డివిజన్లో చాలామంది ఉమ్మడి పాలమూరు నల్లగొండ జిల్లాల వారు పార్టీల నేతలు వచ్చి ఖర్చులకు డబ్బు ఇవ్వడంతో పాటు వాహనాలు సమకూర్చడంతో గ్రామాలకు వెళ్లిపోయారు. ఈ ప్రభావం ఓటింగ్ పై పడే ప్రమాదం ఉందని స్థానిక నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఓటర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఓటును అందరి వినియోగించుకోవాలి.బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 30);మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్రీ ప్రైమరీ స్కూల్లో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కమ్యూనిస్టు నాయకుడు యాదయ్య, ఎం ఎం సీ కంటెస్టెంట్ కార్పొరేటర్ పద్మశ్రీ, ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లను లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాల స్ట్రాంగ్ రూముకు తరలింపు

రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( నవంబర్ 30):అసెంబ్లీ ఎన్నికలు పోలింగ్ ముగిసింది.ఎన్నికల అనంతరం గురువారం ప్రత్యేక వాహనాల్లో భారీ పోలీసు సెక్యూరిటీ మధ్య ఈవీఎంలు,వీవీ ప్యాట్‌లను రాజేంద్రనగర్ హిమాయత్ సాగర్ లార్డ్స్ ఇంజనీరింగ్ కళాశాలకు తరలించారు.ప్రజలిచ్చిన తీర్పు ఈవీఎంలలో నిక్షిప్తమైంది.ఎమ్మెల్యేల భవిష్యత్తును నిర్ణయించే ఈవీఎంలు, వీవీప్యాట్‌లను ఓట్లు లెక్కించే డిసెంబర్ 3 న వాటిని తెరుస్తారు.వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం, వీవీ ప్యాట్‌లను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు.సీసీ కెమెరాల నిఘా పర్యవేక్షణ, ప్రత్యేక పోలీసు రక్షణ స్ట్రాంగ్ రూములకు ఏర్పాటు చేశారు.స్ట్రాంగ్ రూములో ఈవీఎంలను భద్రత పరిచి గదులను సీజ్ చేశారు.మూడంచెల భద్రత, సాంకేతిక నిఘా పర్యవేక్షణలో ఈవీఎం,వీవీ ప్యాట్‌లను భద్రపరచడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మల్లయ్య తెలిపారు.

## శంషాబాద్‌లో ప్రశాంత వాతావరణంలో ముగిసిన పోలింగ్





శంషాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 30) : శంషాబాద్ మండల, మున్సిపల్ వ్యాప్తంగా ఎలాంటి ఘటనలు లేకుండ ప్రశాంత వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటలకు మొదలైన పోలింగ్ సరళి ఉతయం కొంత మందకొడిగా జరిగిన మధ్యహానం వరకు బాగాపుంజుని ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు. శంషాబాద్ మండల,మునిపల్ వ్యాప్తంగా మెత్తం ఓటర్లు 87,256 వుండగా 58,246 మంది తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. మెత్తంగా శంషాబాద్ వ్యాప్తంగా 66.753 శాతం పోలింగు నమోదు జరిగింది. ఎంత చేసిన ఈసారి ఓటరు నాడి పసిగట్టడం కష్టమే మూడవ తారీకు వరకు వేచి చూడాలిమరి ఏరుగుతుందో నేతల భవితవ్యం ఎలా వుండబోతోంది.

## రాజేంద్రనగర్ నియోజకవర్గం పోలింగ్ 44.3 శాతం...

మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 30)ః తెలంగాణ శాసన సభ ఎన్నికలు నేపద్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని 44.3 శాతం పోలింగ్ జరిగిందని రాజేంద్రనగర్ రిటర్నింగ్ ఆఫీసర్ ప్రకటనలో తెలిపారు. ఆదివారం 3వ తారీకున పోలింగ్ రిజల్ట్స్ 7 గంటల నుండి ప్రారంభం అవుతాయని అన్నారు.

## 12వ,13వ డివిజన్లో యువకులు సబితమ్మ కు పూర్తి మద్దతు



బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 30); ఎం ఎం సి లోని 12వ,13వ డివిజన్లో ఉన్న యువత భారత రాష్ట్ర సమితి అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి పూర్తి మద్దతు ఓటుతో తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 12వ డివిజన్ కార్పొరేటర్ ఇంద్రవత్ రవి నాయక్, 13వ డివిజన్ కార్పొరేటర్ నంద కుమార్ (నందు) లతో పాటు యువత వారి అమూల్యమైన ఓటుతో మహేశ్వర నియోజకవర్గ భారత్ రాష్ట్ర సమితి అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి కి సంపూర్ణంగా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్, రవి నాయక్, దేవా, శ్యామ్, ప్రసాద్, గోపాల్, బాబా, వెంకటేష్, సాయి, శైలేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో ఓటు వేసిన మంత్రి కుటుంబం, కాంగ్రెస్, బీఆర్ఎస్‌పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు

**★ హుషారుగా ఓటింగ్‌లో పాల్గొన్న ముగ్గురు నేతలు ★ అందరి చూపు తాండూరు ఎన్నికల వైపు**





తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 30)ః వికారాబాద్ జిల్లా తాండూరులో మంత్రి మహేందర్ రెడ్డి కుటుంబం,ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి కుటుంబం గురువారం నాడు వేరువేరు చోట్ల తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో రాష్ట్ర ఘనులు సమాచార శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఆయన కుమారుడు రినిష్ రెడ్డి,కుమార్తె మనీషా రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మంత్రి పట్నం మహేందర్ రెడ్డి సతీమణి ఐన వికారాబాద్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి సునీత మహేందర్ రెడ్డి యాలాల్ మండలంలోని దౌలపూర్ గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తమ కుటుంబ సమేతంగా తమ సొంత గ్రమమైన బషీరాబాద్ మండలం ఇందార్చడ్ గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తోపాటు ఆయన సతీమణి ఆర్తి రెడ్డి మాతృమూర్తి ఐన ప్రమోదీని దేవి,తండ్రి విఠల్ రెడ్డి,సోదరుడైన రితీశ్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఐన మనోహర్ రెడ్డి పట్టణంలోని సాయిపూర్ లో గలా ప్రభుత్వ నెంబర్ వన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ భూతులో తన సతీమణి ఐన అరుణమ్మ తో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, బీసీ కమిషన్ మెంబర్ శుభప్రద్ పటేల్, జిల్లా లైబ్రరీ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ సంపత్ కుమార్ తమతమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదిలావుండగా ఓటింగ్ సందర్భంగా వివిధ పోలింగ్ కేంద్రాల వద్ద చిన్నచిన్న ఘర్షణలు, గొడవలు అక్కడక్కడ జరిగాయి. ప్రధానంగా అధికార బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీల మధ్య గొడవలు నెలకొన్నాయి. సకాలంలో పోలీసులు రంగప్రవేశం చేసి గొడవలను అదుపులోకు తెచ్చారు.



# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

**– 80 శాతం పోలైన ఓట్లు – అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు**





కోటపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 30): అసెంబ్లీ ఎన్నికల లో భాగంగా గురువారం ప్రశాంతంగా ముగిశాయి. భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఎన్నికలకు స్థానిక పోలింగ్ బూతు ల వద్దకు చేరుకొని తమ అమూల్యమైన ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కోటపల్లి తాసిల్దార్ ఆశాజ్యోతి మాట్లాడుతూ... కోటపల్లి మండలానికి సంబంధించి మొత్తం 20715 ఓట్లకు 26 పోలింగ్ బూతులు ఏర్పాటు చేయగా 80 శాతం పోలింగ్ అయినట్లు ఆమె తెలిపారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు ఆమె తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న యువ నాయకులు



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 30)ః తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ జరుగగా ప్రతి ఒక్క పౌరుడు తమ ఓటు హక్కుని ఉపయోగించుకున్నారు. మోమిన్పేట మండల కేంద్రంలో మోమిన్ పేటలో గ్రామంలో అప్సర్, షరీప్, మహమ్మద్, యుసుపోద్దిన్, మజార్, రఫీ, ఖాదర్ తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. తమ గ్రామమే కాక వికారాబాద్ నియోజకవర్గంలో అందరి మద్దతు ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ కు ఎక్కువ ఉందని అన్నారు. తెలంగాణలో మళ్లీ రానున్నది బి ర్ ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఆయనతో పాటు పలువురు కూడా ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనందుకు మద్దతుగా ఓటు వేసినట్టు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్..– సాయంత్రం వరకు కొనసాగిన పోలింగ్







చౌడపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 30)ఃపోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చితమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. తొలిసారి ఓటు హక్కు వచ్చిన యువతీయువకులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపించారు. డిసెంబర్ 3 నా పలితాలు వెలువడనున్నాయి.

# మేడ్చల్ జిల్లాలో సగం మందే ఓటేశారు...

## –జిల్లాలో 51.75 శాతం పోలింగ్ నమోదు

## –కూకట్‌పల్లిలో అత్యల్పంగా 42.6

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(నవంబర్,30): మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా నవంబర్ 30న, పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకే పోలింగ్ ప్రారంభమైన పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు నెమ్మదిగానే తరలివచ్చారు. కొన్ని ప్రాంతాల్లో ఈవిఎంలు వివిప్యాడ్లు మొరాయించినా... వెంటనే తేరుకున్న ఉన్నతాధికారుల చొరవతో పోలింగ్ మళ్లీ గాడిన పడింది. అయితేఓవరాల్ ఉదయం తొలి రెండు గంటల పాటు కొంత మందకొడిగా సాగిన పోలింగ్ ఆతరువాత వేగంగా సాగింది. ఆఖరు మూడు గంటల్లో ఒక్కసారిగా మందగించిన పోలింగ్అంతకు ముందున్న పరిస్థితులను తారుమారు చేస్తూ... మొత్తంగా ఐదు గంటల వరకు సుమారు 51.75 శాతం పోలింగ్ నమోదైంది.ఇందులో జిల్లా వ్యాప్తంగా పోలింగ్ సరళిని చూస్తే... కేవలం సగం మంది ఓటర్లే తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు స్పష్టమవుతోంది. మధ్యాహ్నం జరిగిన తీరుబట్టి చూస్తే... కనీసం 70 శాతానికి చేరుకోవచ్చుననుకున్న ఓటింగ్ ఆ స్థాయికి చేరుకోలేకపోయింది.మేడ్చల్ నియోజక వర్గంలో అత్యధికంగా 54.62 శాతం పోలింగ్ నమోదు కాగా,కూకట్ పల్లిలో అత్యల్పం గా 42.6 శాతం పోలింగ్ మాత్రమే నమోదు అయింది.అలాగే కుత్బుల్లాపూర్ లో 52.8 శాతం, మల్కాజిగిరి లో 46.8 శాతం,ఉప్పల్ లో 46.2 శాతం నమోదు అయింది.జిల్లాలో ఎక్కడ చూసిన ఓటు వేసేందుకు మహిళా ఓటర్లు బారులు తీరి కనిపించారు.★తూముకుంట పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ గౌతం :మేడ్చల్ నియోజక వర్గంలో శామీర్పేట్ మండలం అంతాయిపల్లి లోని ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటు చేసిన 171వ పోలింగ్ కేంద్రంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం శామీర్పేట్ మండలం తూముకుంట మున్సిపాలిటీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని 169 పోలింగ్ కేంద్రాన్ని సందర్శిచి, అక్కడి 8 పోలింగ్ బూత్ లలో వసతులు, పోలింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ★బి.ఆర్.ఎస్ , కాంగ్రెస్ అభ్యర్థులు మంత్రి మల్లారెడ్డి, వజ్రేష్ యాదవులు ఒకరికొకరు ఆలింగనం :గురువారం పోలింగ్ సందర్భంగా ఎదురైనప్పుడు ఒకరి కొకరు ఆలింగనం చేసుకుని అందరినీ ఆశ్చర్యం లో ముంచెత్తారు.



మంత్రి మల్లా రెడ్డి,కాంగస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ లు పోలింగ్ కేంద్రం వద్ద కలిసి నప్పుడు

# ఘట్‌కేసర్‌లో ప్రశాంతంగా పోలింగ్

ఘట్‌కేసర్/ ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్, 30): ఉమ్మడి మండలంలో పోలింగ్ సందర్భంగా అక్కడక్కడ చెదురుముదురు సంఘటనలు తప్ప అంతా ప్రశాంతంగా జరిగాయి. ఘట్‌కేసర్ రూరల్ మండలం, పోచారం మున్సిపాలిటీ, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలో 92 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశారు. ఇందులో ఘట్‌కేసర్ ప్రాథమిక పాఠశాలలోని బూత్ 308లో ఈవీఎం మొరాయించడంతో ఓటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. కొండాపూర్‌లో పోలింగ్ బూత్ వద్ద బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారని, ఓటర్లకు డబ్బులు ఇచ్చి ప్రలోభాలకు నాయకుల మధ్య కొంత వివాదం నెలకొంది. పోలీసులు సర్దిచెప్పి ఇరువర్గాల నాయకులను బయటకు పంపించారు. ప్రతాప్‌సింగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మొదటి బూత్‌లో ఈవీఎం మిషన్‌లో కాంగ్రెస్‌లో అభ్యర్థి గుర్తుపై ఇంకుపోశారని గంట వరకు పోలింగ్ నిలిపివేశారు. అంతేకాకుండా పోలింగ్ బూత్‌లోని వివిధ పార్టీల ఏజెంట్‌లు ఫోన్లు తీసుకపోవడం పట్ల నిర్లక్ష్యం వహించిన ఎన్నికల అధికారుల తీరు పట్ల ఓటర్లు మండిపడ్డారు. పలు పోలింగ్ కేంద్రాలను డిసిపి జానకి పర్యవేక్షించారు.

# మహేశ్వరంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**-54.14 శాతం నమోదైన ఓట్లు -కందుకూరులో ఈవిఎంలు మొదట మొరాయించిన తిరిగి పనిచేశాయి**

**-కందుకూరు మండలం ఉట్లపల్లిలో సాయంత్రం 7 గంటలకు పోలింగ్ -వివిధ పార్టీల అభ్యర్థులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు -కాంగ్రెస్ ,బీఆర్ఎస్, బీజేపీ నువ్వానేనా అనేవిధంగా సాగిన పోరు**





మహేశ్వరం/కందుకూరు,మేజర్ న్యూస్(నవంబర్ 30):గత నెలరోజుల నుండి ఉత్కంట భరితంగా కొనసాగిన అసెంబ్లీ ఎన్నికల పోరు గురువారంతో ముగిసింది. మహేశ్వరం నియోజకవర్గంలో అక్కడక్కడ ఈవిఎంలు మొరాయించడంతో ఆలస్యంగా తిరిగి మొదలై, మందకొడిగా కొనసాగిన ఎలాంటి అవాంఛనీయ సంఘటలు జరగకుండా ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్ తెలిపారు. ఉదయం 7 గంటలకు కొన్ని పోలింగ్ కేంద్రాలలో ఈవిఎంలు మొరాయించడంతో ఆలస్యంగా పోలింగ్ కొనసాగింది. పోలీసులు పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందో బస్తు నిర్వహించారు. కందుకూరు మండలం ఉట్లపల్లిలో సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. పోలింగ్ కేద్రాలలో ఓటింగ్ సరళిని తెలుసుకునేందుకు బీఆర్ఎస్ అభ్యర్థి



సబితాఇంద్రారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌లు పరిశీలించారు. బిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ తన స్వగ్రామం నాదర్‌గుల్ ఉన్నత పాఠశాలలో, బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి కుటుంబ సభ్యులతో తన స్వగ్రామం కొత్తగూడలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉత్కంట భరితంగా సాగిన ఎన్నిల పోరులో ఎవరు నెగ్గేది 3 తేది వరకు వేచి చూడాల్సిందే..?

## కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూంలో జిల్లాలోని పోలింగ్ సరళిని పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 30)॰ వికారాబాద్ జిల్లాలోని నాలుగు శాసనసభ నియోజకవర్గాలలో కొనసాగుతున్న పోలింగ్ పరిస్థితులు, ఓటింగ్ సరళిని గురువారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,సాధారణ ఎన్నికల పరిశీలకులు ఆకాష్, ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్ లతో కలసి పర్యవేక్షించారు.

## ఎన్నికల సిబ్బందికి పురుగుల అన్నం...




పీర్జాదిగూడ, మేజర్ న్యూస్ (నవంబర్ 30)॰ పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఓల్డ్ విలేజ్ ఎలక్షన్ డ్యూటీలలో విధులు నిర్వహిస్తున్న ఎలక్షన్ సిబ్బందికి పురుగుల అన్నం పెట్టారు. ఈ అన్నాన్ని పిర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ పంపించడంతో ఆయనపై అధికారులు మండిపడ్డారు. ఆ పురుగుల అన్నం తిని కొందరు సిబ్బంది అస్వస్థకు గురయ్యారు. దీంతో జిల్లా కలెక్టర్ పీర్జాదిగూడ మున్సిపల్ కమిషన్ సంఘటనా స్థలానికి కమీషనర్‌పై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. పోలింగ్‌కి ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలని తెలిపారు.

## ఎస్‌ఎల్‌బిలో ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్,ఎన్నికల అధికారి సి.నారాయణ రెడ్డి



వికారాబాద్,మేజర్‌న్యూస్ (నవంబర్ 30)॰వికారాబాద్ నియోజ కవర్గ పరిధిలోని సంఘం లక్ష్మి బాయి ఉన్నత పాఠశాలలోని 138 పోలింగ్ కేంద్రంములో గల తన ఓటు హక్కును గురువారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి వినియో గించుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ.......జిల్లాలో ఉదయం 11:00 గంటల వరకు 20.94 శాతం పోలింగ్ నమోదైనట్లు చెప్పారు. జిల్లాలో ఉదయం 7:00 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనదని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతున్నట్లు తెలిపారు.ఎన్నికలలో భాగంగా ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్యంలో ప్రశాంతంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తను కూడా తన ఓటు హక్కును వినియోగించుకున్నానని తెలిపారు. సంఘం లక్ష్మి బాయి ఉన్నత పాఠశాలతో



పాటు, స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు) లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సిబ్బంది నిర్వహిస్తున్న పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, పి డబ్ల్యు డి, మరియు పోస్టల్ బ్యాలెట్ మోడల్ అధికారిని లలిత కుమారి, వికారాబాద్ ఏఆర్ఓ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ విజయం తథ్యం

### జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 30): మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డి విజయం సాధించడం తథ్యం అని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని పలు గ్రామాలలో పోలింగ్ సరళిని పరిశీలించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కార్యదీక్షతో పార్టీ గెలుపుకోసం విశేషంగా కృషి చేశారని అన్నారు. ప్రజలు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు పట్టం కట్టారన్నారు. సబితారెడ్డి మహేశ్వరంలో మరోసారి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట సర్పంచ్ రామకృష్ణారెడ్డి, రైతు విభాగం అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినోయోగించుకున్న బొక్క నర్సింహారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( నవంబర్ 30): రంగారెడ్డి జిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఆయన స్వ గ్రామం కొత్తగూడ ప్రాథమికోన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో తన సతీమణి కొత్తూర్ ఎంపీటీసీ జ్యోతినర్సింహరెడ్డితో కలిసి ఓటు వేశారు.

## తాండూరులో ఓటు హక్కు వినియోగించుకున్న రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్



తాండూరు,మేజర్‌న్యూస్(నవంబర్30)॰వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని షంషేర్ గంజ్ ఉర్దూ ప్రైమరీ స్కూల్ లో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ గురువారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కు విలువైనది, పవిత్రమైనదని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రపంచంలో భారత ప్రజాస్వామ్య వ్యవస్థ అద్భుతమైనదని శుభప్రద్ పటేల్ అన్నారు.

# ఇబ్రహీంపట్నం. యాచారంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

- ఎన్నికల పోలింగ్ శాతం 63.7
- సాగర్ హైవే రోడ్డులో వాహనాదారులకు రాకపోకలకు అంతరాయం
- పోలింగ్ కేంద్రాల వద్ద భారీ పోలీసు బందోబస్తు
- విచ్చలవిడిగా ఓటర్ల పై డబ్బు. మద్యం









యాచారం మేజర్ న్యూస్ ( నవంబర్ 30): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 63.7% ఓటర్లు వినియోగించుకున్నారు. గురువారం సాగర్ హైవే రోడ్డు పై హైదరాబాద్ నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు వాహనాదారులకు భారీగా అంతరాయం కలిగింది. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు భారీ ట్రాఫిక్ ఏర్పడింది. ఎన్నికల పోలింగ్ కేంద్రం వద్ద శాంతిభద్రతల నిర్వహణలో భారీ పోలీస్ బందోబస్తు ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేశారు. హైదరాబాద్ ఓటర్లు తమ ఓటును అత్యధికంగా వినియోగించుకున్నారు. కాంగ్రెస్. బిజెపి. బిఆర్ఎస్. సిపిఎం. బీఎస్పీ. పార్టీల అభ్యర్థులు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పలు గ్రామాలలో కాంగ్రెస్. టిఆర్ఎస్ పార్టీ ల నాయకులు విచ్చలవిడిగా ఓటర్లపై డబ్బు. మద్యం ప్రయోగం చేశారు. నామినేషన్ దాఖలు చేసినప్పటి నుండి కాంగ్రెస్ వైపు ప్రజల మద్దతు అత్యధికంగా పెరిగింది. కానీ బుధవారం నుండి బిఆర్ఎస్ పార్టీ వైపు ఓటర్లు మొగ్గు చూపారు. సామాన్య ప్రజలు మార్పు కోరుకుంటున్న.. డబ్బు మద్యంపై ఓటర్లు మ్రో గ్గు చూపుతున్నట్టు ప్రజల్లో చర్చనీసమైంది. ఫలితాలు డిసెంబర్ 3న ఏ పార్టీ వైపు ఓటర్లు గెలిపిస్తారో వేచి చూడాలి.

చింతపట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అమ్మావెత సాగర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల పోలింగ్ కేంద్రానికి వృావెద్ధుని తీసుకెళ్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది. ఎన్నికల నియమాలు స్వచ్ఛందంగా పాటిస్తున్నారు.

యాచారం ప్రభుత్వ బాలుర పాఠశాలలో మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్



బాలాపూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 30); మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 169వ పోలింగ్ బూత్ లో 45వ డివిజన్ కార్పొరేటర్ అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్ మహేశ్వరి నియోజకవర్గ శాసనసభ్యులు ఎన్నికల్లో భాగంగా తన అమూల్యమైన ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మీ ఓటు ఆయుధంగా ప్రత్యర్థులపై పనిచేస్తుందని పేర్కొన్నారు. ఓటును వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కి ఈశ్వర్ గౌడ్ (అయ్యప్ప స్వామి) వారి అనుచరులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న టి పి సి సి ప్రధాన కార్యదర్శి బి ఎంసి మేయర్ చిగిరింత పారిజాతం నరసింహారెడ్డి, మాజీ నగర పంచాయతీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి, అనంతరం వారు మాట్లాడుతూ... ఓటు ప్రతి ఒక్కరి ఆయుధం ఆయుధాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి మీ అమూల్యమైన ఓటును వేసి వేయించి అత్యధిక మెజార్టీ తో గెలిపియాలనీ కోరారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను పేదల సంక్షేమమే కోసం లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్యకర్త లందరూ వృద్ధులను, వికలాంగులకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్











శంకర్పల్లి/ చేవెళ్ల/ మొయినాబాద్ మేజర్ న్యూస్( నవంబర్ 30) తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నగరాన మోగిన నాటి నుండి చేవెళ్ల నియోజకవర్గం లో ప్రధాన పార్టీల మధ్య హోరాహోరిన సాగిన ఎన్నికల ప్రచారం మంగళవారం ముగిసి, గురువారం రోజున ఉదయం 7 గంటల నుండి ప్రారంభమైన ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అన్ని పార్టీల నాయకులు వారి సొంత గ్రామాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అక్కడక్కడ స్వల్ప సంఘటనలు తప్ప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలోని శంకర్ పల్లి లో 71 శాతం పోలింగ్, చేవెళ్ల లో 66%, మొయినాబాద్ లో 65% ఎన్నికల కమిషనర్ నిర్ణయించిన సమయం సాయంత్రం 5 గంటల ముగిసే సమయానికి ఈ పోలింగ్ నమోదయింది. అన్ని పార్టీల నాయకులకు తమ గెలువులపై ధీమాతో ఉన్నారు. విజయం ఎవరిని వరిస్తుందో డిసెంబర్ మూడో తేదీ వరకు వేచి చూడాల్సిందే.

## మామిడిపల్లిలో ప్రశాంతంగా పోలింగ్




జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్30):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.ఉదయం నుండే ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి క్యూ లైన్ లో వేచి ఉన్నారు. మామిడిపల్లి గ్రామంలో రెండు వార్డులలో 7003 ఓటర్లు కాగా, ఎన్నికల అధికారులు 6పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం నుండి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు 57.67శాతం పోలింగ్ జరిగిందని ఎన్నికల అధికారులు తెలిపారు.

## పోలింగ్ సరలిని పరిశీలించిన అందేలా

జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్30):జల్ పల్లి మున్సిపాలిటీలో దొంగ ఓట్లు వేస్తున్నారన్న సమాచారంతో జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో పోలింగ్ సరళిని పరిశీలించిన మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అందేలా శ్రీరాములు యాదవ్.ఈ సందర్భంగా అందేలా శ్రీరాములు మాట్లాడుతూ.దొంగ ఓట్లు వేసే వారిని గుర్తించి పోలీసులకు, ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలని కమలదల నేతలకు సూచించారు.నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని,ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని 100శాతం పోలింగ్ జరిగేలా చూడాలని అన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న రాజకీయ నేతలు, ప్రముఖులు










షాద్‌నగర్, మేజర్ న్యూస్ (నవంబర్ 28) : షాద్‌నగర్‌లో ప్రముఖులు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలో బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి అంజయ్యయాదవ్ ఓటు హక్కును వినియోగించుకోగా ఫరూఖ్‌నగర్ మండలం దూసకల్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. నందిగామ మండలం వీర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ ఓటు వేయగా షాద్‌నగర్‌లో బీజేపీ అభ్యర్థి అందె బాబయ్య కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలో ప్రముఖ పారిశ్రామికవేత్త పాతూరి వెంకట్రావు, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ ఓటు వేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయ పార్టీల నేతలు, ప్రముఖులు, మహిళలు పెద్ద సంఖ్యలో తమ హక్కును వినియోగించుకున్నారు.